ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

సద్దుల బతుకమ్మ వేడుకలను జిల్లా కేంద్రంతోపాటు నల్లగొండ, నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాల్లోని అన్ని గ్రామాల్లో గురువారం ఘనంగా జరుపుకున్నారు. మహిళలు వివిధ రకాల పూలను సేకరించి బతుకమ్మలను అందంగా పేర్చి ఆలయాల వద్ద, గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో ఒకచోట చేర్చి ఆడి పాడారు. అనంతరం బతుకమ్మలను సమీపంలోని కుంటలు, చెరువుల్లో నిమజ్జనం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్


నల్లగొండలోని శ్రీకృష్ణ ఆలయం వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు


నల్లగొండలోని వీటీ కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


నల్లగొండ పట్టణంలోని విద్యానగర్‌లో..


మునుగోడు మండలంలోని కిష్టాపురంలో...


నల్లగొండ పట్టణంలోని రవీంద్రనగర్‌లో..


నల్లగొండ రూరల్: నల్లగొండ పట్టణంలోని డ్రీమ్ హోమ్ కాలనీలో..


నార్కట్‌పల్లిలో...


పానగల్లులో...


నల్లగొండ : హౌజింగ్ బోర్డు కాలనీలో..


నకిరేకల్ : సాయి మందిరంలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం


చండూరులో బతుకమ్మ వేడుకలు


తిప్పర్తి : బతుకమ్మ ఆడుతున్న మహిళలు


నల్లగొండ పట్టణంలో...


నల్లగొండలోని పద్మావతి కాలనీలో బతుకమ్మలు తీసుకొస్తున్న మహిళలు


లైన్‌వాడలో బతుకమ్మలను తీసుకొస్తున్న యువతులు, మహిళలు


నల్లగొండలో బతుకమ్మలను నిమజ్జనం చేస్తున్న మహిళలు


చిట్యాల : శివలింగం ఆకారంలో చేసిన బతుకమ్మతో మహిళలు


నల్లగొండ పట్టణంలోని సందీశ్వర్ కాలనీలో.. బతుకమ్మలతో మహిళలు, చిన్నారి


నల్లగొండ టౌన్ : శాంతినగర్‌లో బతుకమ్మలతో చిన్నారులు


శాలిగౌరారం: చిత్తలూరులో బతుకమ్మతో మహిళ


శాలిగౌరారం : మార్కెట్ కాలనీలో బతుకమ్మలను తీసుకెళ్తున్న మహిళలు


నల్లగొండలోని వీటీ టవర్స్‌లో...


నార్కట్‌పల్లి : ఎల్లారెడ్డిగూడెంలో బతుకమ్మలను తీసుకొస్తున్న మహిళలు


కేతేపల్లిలో బతుకమ్మలను తీసుకొస్తున్న మహిళలు


రామగిరి(నల్లగొండ) : ధాత్రి నగర్‌లో బతుకమ్మ వేడుకల్లో చిన్నారులు

క్లుప్తంగా

శేరిగూడెంలో పత్తి ప్రదర్శన క్షేత్రం


పత్తి ప్రదర్శన క్షేత్రాన్ని పరిశీలిస్తున్న రైతులు

గట్టుప్పల్(చండూరు) : గట్టుప్పల్ మండలంలోని శేరిగూడెం గ్రామానికి చెందిన పంకెర్ల యాదయ్య అనే రైతు వ్యవసాయ భూమిలో గురువారం పత్తి ప్రదర్శన క్షేత్రాన్ని ఏర్పాటు చేయగా పలువురు రైతు వీక్షించారు. ఆ రైతు ఓ ప్రముఖ కంపెనీకి చెందిన పత్తి విత్తనాలు 5 ఎకరాల్లో సాగు చేయగా ఎకరం 13 క్వింటాళ్ల చొప్పున దిగుబడి వచ్చింది. కార్యక్రమంలో డీలర్ డొంకలి శేఖర్, సెల్స్ ఆఫీసర్ అశోక్‌రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ టి.స్వామి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

చెరుపల్లి లక్ష్మమ్మకు నివాళి


నివాళులర్పిస్తున్న గుత్తా సుఖేందర్‌రెడ్డి, వేముల వీరేశం

చిట్యాల: పట్టణానికి చెందిన సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు తల్లి లక్ష్మమ్మ(95) అనారోగ్యంతో గురువారం మృతి చెందింది. ఆమె మృతదేహాన్ని రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, వెంకట్, ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, ఎండీ.జహంగీర్, తుమ్మల వీరారెడ్డి, కొండమడుగు నర్సింహ, అరుణ, జ్యోతి, మల్లు లక్ష్మీ, నాగార్జునరెడ్డి, జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, జడల చినమల్లయ్య తదితరులు లక్ష్మమ్మ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఎల్‌ఓసీ అందజేత


ఎల్‌ఓసీ అందజేస్తున్న నామని జగన్నాథం

చండూరు (గట్టుప్పల్) : గట్టుప్పల్ మండల కేంద్రంలో మహేశ్వరం శైలజ ఇటీవల అనారోగ్యానికి గురైంది. నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స కోసం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో రూ.లక్ష విలువ గల ఎల్‌ఓసీ మంజూరయింది. ఆ ఎల్‌ఓసీ పత్రాన్ని మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నామాని జగన్నాథం బాధిత కుటుంబానికి అందించారు. కార్యక్రమంలో దోర్నాల అంజయ్య, భీమగాని మల్లేశం, చెరుపల్లి ఆంజనేయులు, పగిళ్ల యాదయ్య, పగిళ్ల శంకరయ్యపాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభం

వేములపల్లి (మాడ్గులపల్లి): గ్రామీణ క్రీడలతో ఆయా గ్రామాల మధ్య స్నేహ సంబంధాలు పెంపొందుతాయని యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు గడ్డం పురుషోత్తంరెడ్డి అన్నారు. దసరా ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామంలోని జెడ్పీహైస్కూల్‌లో నిర్వహించిన వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలతో యువత ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చన్నారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంగా యాదగిరి, మాజీ మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ మౌలాలి, నాయకులు గాని నిరంజన్, రాజు నాగేందర్, విష్ణు, చింటు, మహేష్, మనోజ్ పాల్గొన్నారు.

హామీని అమలు చేయాలి

తిప్పర్తి: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మహిళలకు రూ.2500 భృతి ఇస్తామని హామీ ఇచ్చి.. గెలిచిన తర్వాత హామీని విస్మరించిందని, వెంటనే హామీని అమలు చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. గురువారం తిప్పర్తి మండల కేంద్రంలో నిర్వహించిన ఐద్వా మండల మహాసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో జ్యోతి, రేణుక, సైదమ్మ, లక్ష్మీ, ఎల్లమ్మ, జానమ్మ, అనిత తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మన్‌కు సన్మానం


మున్సిపల్ చైర్‌పర్సన్ రజితను సన్మానిస్తున్న కాలనీవాసులు

నకిరేకల్ : ఇటీవల మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన చౌగోని రజితాశ్రీనివాస్‌గౌడ్‌ను నకిరేకల్ పట్టణంలోని మార్కెట్ రోడ్డు భవానీ కాలనీవాసులు గురువారం సన్మానించారు. కార్యక్రమంలో కాలనీ గౌరవ అధ్యక్షుడు ఎర్ర శంభులింగారెడ్డి, కాలనీ అధ్యక్షుడు వీరమళ్ల రవీందర్, ముత్యాల భిక్షం. సిరికొండ భిక్షం, రాపోలు సుధాకర్, సారెడ్డి కృష్ణారెడ్డి, వెంకన్న, సుధాకర్‌రెడ్డి, వెంకటరమణ, సత్తమ్మ, యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

టెన్నికాయిట్ టోర్నమెంట్ ప్రారంభం


టీ షర్టులు అందజేస్తున్న విజేందర్‌యాదవ్, సుంకరి భిక్షంగౌడ్

రామగిరి(నల్లగొండ): నల్లగొండలోని ఎన్జీ కళాశాల మైదానంలో టెన్నికాయిట్ టోర్నమెంట్‌ను పీఆర్టీయూ మాజీ అధ్యక్షుడు సుంకరి భిక్షంగౌడ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పద్మా హాస్పిటల్ ఎండీ విజేందర్ యాదవ్ క్రీడాకారులకు టీ షర్టులు అందజేశారు. కార్యక్రమంలో పీఆర్టీయూ ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డి, హార్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ ముత్యాలు, ఉపాధ్యాయులు నాగిరెడ్డి, కృష్ణారెడ్డి, కరుణాకర్, సోమయ్య, పీఈటీ శంభు, నిర్వాహకులు జిట్టా రాములు, దార సత్యనారాయణ, జంజిరాల వెంకన్న, అశోక్, రాంబాబు, శ్రీనివాస్‌రెడ్డి, రాజేష్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

కనగల్: మేళ్ల దుప్పలపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో 1992–93 విద్యా సంవత్సరంలో 7వ తరగతి చదివిన విద్యార్థులు గురువారం మండలంలోని దర్వేశిపురంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో నలపరాజు సైదులు, బొంత దశరథ, పిల్లి శంకర్, పోలగోని దుర్గాప్రసాద్, పాడిచేటి రవీందర్, అలుగుబెల్లి సైదిరెడ్డి, చరణ్ అర్జున్, అలుగుబెల్లి మంజుల, శిరీష, కోమటిరెడ్డి కవిత, పిల్లి శంకర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

శాలిగౌరారం: పెర్కకొండారం గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు యుగంధర్‌రెడ్డి తండ్రి శానాల అప్పారెడ్డి అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ గురువారం పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి ఉన్నారు.

రతన్ టాటాకు ఘన నివాళి


నల్లగొండ టూటౌన్: నివాళులర్పిస్తున్న రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు


చిట్యాల: పెద్దకాపర్తిలో రతన్ టాటాకు నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నల్లగొండ టూటౌన్: పట్టణంలోని రెడ్‌క్రాస్ భవన్‌లో టాటా గ్రూప్ సంస్థల అధినేత రతన్‌టాటా చిత్రపటానికి రెడ్‌క్రాస్ సొసైటీ స్టేట్ మేనేజింగ్ కమిటీ మెంబర్ మండడి నర్సిరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలోయూత్ కోఆర్డినేటర్ మర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బుక్క ఈశ్వరయ్య, శివసాయి, అజ్మత్, సద్దాం హుస్సేన్, శ్రీనివాస్, కాంతమ్మ, బిశ్వాస్ తదితరులు పాల్గొన్నారు.

రతన్ టాటాకు ఘన నివాళి

చిట్యాల: పారిశ్రామిక దిగ్గజం, టాటా గ్రూప్స్ అధినేత రతన్ టాటాకు చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రతన్‌టాటా చిత్రపటానికి డీసీసీ ఉపాధ్యక్షుడు కందిమల్ల శిశుపాల్‌రెడ్డి, ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పొట్లపల్లి రవిగౌడ్, ఓర్సు శ్రీను, పొట్లపల్లి స్వామి, ఓర్సు శ్రీశైలం, గుండెపురి తిరుమలేష్, సత్తయ్య, వెంకటేష్, మత్స్యగిరి, రవి పాల్గొన్నారు.

నకిరేకల్ : రతన్ టాటా మృతికి సంతాపంగా నకిరేకల్‌లో గురువారం రాత్రి వొవ్వత్తులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణవాసులు తదితరులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

చిట్యాల: సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో గురువారం చిట్యాల తహసీల్దార్ కృష్ణ నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ సీసీఐ కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో రైతులు తమ పత్తిని దళారులకు అమ్మి ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అక్బర్, పట్టణ కార్యదర్శి షరీఫ్, దేశగాని బాలరాజు, గుండాల సత్తయ్య, బీసీ సంఘం మండల అధ్యక్షుడు రావుల చిన వెంకన్న పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

దుర్గాదేవిగా దర్శనమిచ్చిన శ్రీకనకదుర్గమ్మ


నల్లగొండలోని రాక్‌హిల్స్ కాలనీలో పూజలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి


కనగల్: దుర్గాదేవి అలంకరణలో దర్వేశిపురం రేణుకా ఎల్లమ్మ అమ్మవారు


రామగిరి(నల్లగొండ): పూజలో పాల్గొన్న తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్


నార్కట్‌పల్లి : మండల కేంద్రంలోని 13వ వార్డులో..


కట్టంగూర్ : చెర్వు అన్నారంలో అన్నదానం